బోథ్‌లో 27,817 క్వింటాళ్ల పత్తి కొనుగోలు

బోథ్, నవంబర్ 16: బోథ్ మార్కెట్ కమిటీ పరిధిలోని ఆరు జిన్నింగ్ ఫ్యాక్టరీల్లో శనివారం వరకు 27,817.47 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. 1733 మంది రైతులకు చెందిన పత్తి కొనుగోలు చేశారు. ఈ నెల 6 నుంచి పత్తి కొనుగోలు మొదలు కాగా సీసీఐ ఆధ్వర్యంలో 1189 మంది రైతులకు చెందిన 19481.92 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. ప్రైవేట్ వ్యాపారులు 544 మంది రైతులకు చెందిన 8335 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు.

బోథ్‌లో 18541 క్వింటాళ్లు సోయా...

బోథ్, నవంబర్ 16 : బోథ్ మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్, సహకార సంఘాల ఆధ్వర్యంలో శనివారం వరకు 18,541 క్వింటాళ్ల సోయాబీన్ కొనుగోలు చేసినట్లు కేంద్రం ఇన్‌చార్జి గోలి స్వామి తెలిపారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 1,126 మంది రైతులకు చెందిన 37,082 బస్తాల సోయా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాల్‌కు రూ.4892 చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు.

పాఠశాల సందర్శన

బోథ్, నవంబర్ 16 : కరత్వాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శనివారం మండల విద్యాధికారి పోశెట్టి సందర్శించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు పరమితిని పరీక్షించారు. బోర్డుపై లెక్కలు వేసి చేయించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు అమరేందర్, ఉపాధ్యాయుడు కిశోర్ ఉన్నారు.

పంటలలో క్షేత్ర పర్యటన

ఎదులాపురం, నవంబర్ 16 : ఉట్నూర్, జీఆర్‌నగర్ గ్రామాల్లో పత్తి, కంది, వివిధ పంటలలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం క్షేత్ర పర్యటన నిర్వహించారు. ప్రస్తుతం కంది పంటలు శనగపచ్చ పురుగు మారగా మచ్చల పురుగు ఆశించే అవకాశం ఉంది. వీటి నివారణకు ఫ్లూబెండమైడ్ ఎకరానికి 50 మిల్లీ లీటర్లు లేదా ఐసోసైక్లోజోరం 100 మిల్లీ లీటర్లు లేదా ఫ్లూ మెటమైడ్ 160 మిల్లీ లీటర్లు ఎకరానికి పిచికారీ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కే రాజశేఖర్, డాక్టర్ డీ మోహన్ దాస్, సీఏఎఫ్ ఎన్జీవో అధికారులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి రూ.20 వేలు అందజేత

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 16 : నిర్మల్‌లోని డవ్ వృద్ధాశ్రమంలో విద్యుత్ ఉద్యోగులు శనివారం రూ. 20వేలు ఆర్థిక సాయం అందించినట్లు ఎస్ఈ జయంత్‌రావ్ చౌహాన్ తెలిపారు. సేవా కార్యక్రమాల్లో విద్యుత్తు ఉద్యోగులు భాగస్వాములు కావాలని సూచించారు.

రైతు కుంటుంబానికి బీమా చెక్కు అందజేత

దిలావర్‌పూర్, నవంబర్ 16 : కాల్వతండా గ్రామానికి చెందిన రైతు జాదవ్‌శివలాల్ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబానాకి శనివారం బన్సపల్లి సహకార సంఘం చైర్మన్ పీవీ రమణరెడ్డి రూ. 2లక్షల బీమా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ శిరీష్‌గౌడ్, బ్యాంకు సూపర్‌వైజర్ సునీల్, డైరెక్టర్ లక్ష్మణ్, సహకార సంఘం సీఈవో సుకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి రద్దు

ఎదులాపురం/నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 16 : గ్రూప్-3 పరీక్ష, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా సోమవారం ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్లు రాజర్షి షా, అభిలాష అభినవ్ వేర్వేరు ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి కలెక్టరేట్‌కు రావొద్దని సూచించారు.

ఉపాధి హామీ తనిఖీ ప్రజావేదిక

మాట్లాడుతున్న డీఆర్డీవో విజయలక్ష్మి

కడెం, నవంబర్ 16: కడెంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉపాధి హామీ పథకం 15వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఆర్డీవో విజయలక్ష్మి హాజరయ్యారు. మండలంలోని 28 గ్రామ పంచాయతీలలో 10 రోజుల పాటు సామాజిక తనిఖీ నిర్వహించిన సిబ్బంది వాటి వివరాలను వెల్లడించారు. ఉదయం ప్రారంభమైన కార్యక్రమం ఆదివారం వరకు కొనసాగనుంది. అయా గ్రామాల్లో జరిగిన అక్రమాలు, ఇతర వివరాలను అధికారులు ఆదివారం వెల్లడించనున్నట్లు డీఆర్డీవో విజయలక్ష్మి తెలిపారు. ప్రస్తుతానికి ప్రజావేదిక కొనసాగుతుంది. కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ, ఏపీవో జయదేవ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

సారంగాపూర్, నవంబర్ 16: జామ్ బాలికల గురుకుల విద్యాలయంలో శనివారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం విద్యార్థినులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాధిక, వీపీ నిహారిక, జూనియర్ వీపీ స్వరూప, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

భైంసా విద్యార్థికి రాంలీలా అవార్డు

భైంసా, నవంబర్ 16 : ఉత్తరప్రదేశ్‌లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన అయోధ్య రామ మందిరం ప్రాంగణంలో నిర్వహించిన కూచిపూడి నృత్య పోటీల్లో భైంసాలోని ఏపీ నగర్ కాలనీకి చెందిన కోలావాడ్ సాత్విక అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ప్రతిష్టాత్మకమైన రాంలీలా అవార్డును సొంతం చేసుకున్నది. పట్టణంలోని ఏపీ నగర్ కాలనీకి చెందిన గంగాధర్, విజయలక్ష్మి దంపతుల కుమార్తె సాత్విక ప్రస్తుతం వశిష్ట జూనియర్ కళాశాలలో రెండవ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నారు. వశిష్ట కళాశాల యాజమాన్యం విద్యార్థిని ఘనంగా సన్మానించారు.

రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

దస్తురాబాద్, నవంబర్ 16 : కొనుగోలు కేంద్రాలకు ధ్యాన్యాన్ని తీసుకువచ్చిన రైతులకు కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్ సూచించారు. శనివారం మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, ఆలసత్వం చూపవద్దని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట ఆర్ఐ గంగన్న, సీసీ రతిలాల్, ఐకేపీ సిబ్బంది, రైతులు ఉన్నారు.

విద్యార్థిని చదువుకు ఆర్థిక సాయం

బోథ్, నవంబర్ 16 : బోథ్‌లోని సాయినగర్ కాలనీకి చెందిన టేకులపల్లి మౌనిక అనే విద్యార్థినికి రూ.50 వేల ఆర్థిక సాయం చెక్కును మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ అనిల్ కుమార్ శనివారం అందజేశారు. ఆర్థిక పరిస్థితి బాగా లేక మౌనిక ఉన్నత చదువుకు దూరమవుతున్న విషయాన్ని ఇస్తాగ్రామ్ ద్వారా తెలపడంతో పీటీఏ (ఫిల డెల్ఫియా తెలంగాణ అసోసియేషన్) వారు ఆర్థిక సహాయాన్ని పంపించారు. సంబంధిత చెక్కును విద్యార్థినికి అందజేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

బేల, నవంబర్ 16: బాసర ట్రిపుల్ ఐటీ ముట్టడికి ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు వెళ్తున్న నాయకులను శనివారం తెల్లవారు జామున ముందస్తు అరెస్టు చేసి బేల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ హరీశ్ రెడ్డి మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డు సిబ్బంది ఏబీవీపీ నాయకులపై దాడి చేయడం సరికాదని అన్నారు. పీయూసీ 2వ సంవత్సరం చదువుతున్న స్వాతిప్రియా హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందని, పరామర్శకు వెళ్లే విద్యార్థిని న్యాయం చేయాలని డిమాండ్ చేస్తే ఏబీవీపీ నాయకులను అక్కడి వర్సిటీ అధికారులు, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందితో దాడులు చేయించడం బాధాకరమని అన్నారు. గతంలో కూడా ఓ విద్యార్థి మృతి చెందితే బాసర విద్యార్థులు వారానికోకరు చనిపోయిన కనీసం పట్టించుకోకుండా విద్యార్థుల ఆత్మహత్యాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థిని ఆత్మహత్యపై ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. అరెస్టు అయిన వారిలో ఏబీవీపీ సభ్యులు నార్లపర్ అజయ్, పిన్నం శ్రీనివాస్, కన్నె సాయిరెడ్డి, జతిన్ ఉన్నారు.

బేల: ఏబీవీపీ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

ఎదులాపురం, నవంబర్ 16 : ఆదిలాబాద్‌లో పలువురు ఏబీవీపీ నాయకులను పోలీసులు శనివారం ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. బాసర ట్రిపుల్ ఐటీలో ఏబీవీపీ నాయకులు నిరసన చేపట్టనున్న నేపథ్యంలో వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిఖిల్, శివ సాయిని టూటౌన్‌కు తరలించారు.

మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ మరమ్మతులు చేపట్టాలి

ఎదులాపురం, నవంబర్ 16: మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ మరమ్మతులు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. శుక్రవారం ఖుర్షీద్‌నగర్‌లోని మిషన్ భగీరథ వాటర్ పైపులైన్ లీకేజీ మరమ్మతులపై మున్సిపల్ చైర్మన్ దృష్టికి కౌన్సిలర్ సలీం పాషా తీసుకువచ్చారు. తక్షణం స్పందించి మున్సిపల్ అధికారులతో పైపులైన్ లీకేజీని సందర్శించి మరమ్మతులు చేపట్టాలని చైర్మన్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మున్సిపల్ పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా మాజీ మంత్రి జోగు రామన్న కృషితో రూ.వేల కోట్లతో మిషన్ భగీరథతో పాటు ఇంటింటికీ నల్లాలు ఏర్పాటు చేశామన్నారు. వేసవి కాలంలో సైతం పట్టణ వాసులకు తాగునీటి ఎద్దడి లేకుండా పూర్తి జాగ్రత్తలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజా అభిష్టాన్ని అనుగుణంగా సత్వర వార్డు సమస్యల పరిష్కారం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఈ అరుణ్, డీ తిరుపతి, వార్డు కౌన్సిలర్ సలీం పాషా పాల్గొన్నారు.

పైప్‌లైన్ లీకేజీని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

ప్రభుత్వ ఆస్తుల రక్షణలో రాజీలేదు

ట్రిపుల్ ఐటీ వైస్ చాన్సలర్ గోవర్ధన్‌తో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

భైంసా, నవంబర్ 16 : ప్రభుత్వ భూముల రక్షణలో ప్రభుత్వం వెనకడుగు వేసేది లేదని రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం భైంసా మండలంలోని కుంసర గ్రామ గెస్ట్ హౌజ్‌లో బస చేసి విలేకరులతో మాట్లాడారు. నీటి పారుదల, అటవీ, దేవాదాయ, వక్ఫ్ వంటి ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురైతే వాటిని స్వాధీనం చేసుకుంటామన్నారు. జిల్లాలో 103 హెక్టార్లలో గిరిజనులు, గిరిజనేతరులగా అటవీ భూ హక్కుదారులకు సంబంధించి సమస్యను కేబినెట్‌లో చర్చించి పరిష్కరిస్తామన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఆదిలాబాద్, కడెం, జన్నారం, ఖానాపూర్ అటవీ ప్రాంతాలను కేంద్ర సహకారంతో పర్యాటకంగా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. రానున్న అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో నూతన రెవెన్యూ చట్టం-2024 ఆమోదంపై కేబినెట్‌లోనే చర్చిస్తామన్నారు. డిసెంబర్‌లోగా రైతులకు పూర్తి స్థాయిలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఇంకా రూ.13 వేల కోట్లు మాఫీ చేయాల్సి ఉందని, ఇచ్చిన హామీ మేరకు మాఫీ చేస్తామన్నారు. భైంసా మండలంలోని గుండేగాం వాసులకు తక్షణం పట్టణ శివారులో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయిస్తామని లేదా ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇస్తామన్నారు. పునరావాసం కోసం రూ.90 కోట్లు మంజూరుకు కృషి చేస్తామన్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఉన్నారు.

ట్రిపుల్ ఐటీ పునర్నిర్మాణానికి నిధులు కేటాయిస్తాం

బాసర ట్రిపుల్ ఐటీ సమస్యలపై ప్రభుత్వంతో చర్చించి పునర్నిర్మాణానికి అవసరమైన నిధులు విడుదల చేసి బలోపేతం దిశగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. భైంసా మండలంలోని కుంసర గ్రామంలో శనివారం ట్రిపుల్ ఐటీ వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్‌తో సమీక్షించారు. ఇటీవల స్వాతిప్రియ ఆత్మహత్య నేపథ్యంలో కారణాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు హాస్టల్ వసతి, మెస్, అకాడమిక్ బ్లాక్, ఇతర మౌలిక వసతుల కల్పనతోపాటు బోధన, బోధనేతర సిబ్బంది సమస్యలు, ఇతర అంశాలపై వివరంగా చర్చించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఆత్మహత్యకు ప్రేరేపిస్తున్న అంశాలను గుర్తించి నివారణ దిశగా ఆలోచన చేయాలని సూచించినట్లు తెలిపారు. విద్యార్థులకు తరచూ కౌన్సిలింగ్ నిర్వహించాలని, భాషా నైపుణ్యాలు పెంపొందించడం, కేరీర్‌పై మార్గ నిర్దేశనం దిశగా బలోపేతం చేయాలన్నారు. అంతేగాకుండా గత ప్రభుత్వం మంజూరు చేసిన బాసర ఆలయ అభివృద్ధికి రూ.50 కోట్లను తిరిగి మంజూరు చేసేందుకు కృషి చేస్తామన్నారు.

అమ్మవారి దర్శించుకున్న పొంగులేటి

బాసర, నవంబరు 16 : సరస్వతీ అమ్మవారిని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మంత్రిత్వ శాఖ మంత్రి శ్రీనివాస్‌రెడ్డి దర్శించుకున్నారు. ఉదయం బాసర చేరుకున్న వారికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వేదపండితులు శాలువాతో సన్మానించి అమ్మవారి ప్రతిమను అందజేశారు. అనంతరం మీడియా ఆయనతో మాట్లాడుతూ.. భద్రాద్రి తరహాలో బాసర సరస్వతీ క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. బాసర ఆలయంలోని సమస్యలను కాంగ్రెస్ నాయకులు మంత్రికి విన్నవించారు. ఆయన వెంట ఈవో విజయరామారావు,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

24న విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికలు

నిర్మల్ అర్బన్, నవంబర్ 16 : నిర్మల్‌లోని బ్రహ్మంగారి ఆలయంలో ఈ నెల 24న నిర్వహించనున్న పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికలను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు తెలిపారు. శనివారం నిర్మల్‌లోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 18 వరకు ఓటరు జాబితా స్వీకరణ, 19, 20 తేదీల్లో నామినేషన్ల దాఖలు, 21న నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, 24న స్థానిక బ్రహ్మంగారి ఆలయంలో ఎన్నికలు నిర్వహించి కౌంటింగ్ అనంతరం గెలుపొందిన అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

నిర్మల్ అర్బన్, నవంబర్ 16 : దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని దివ్యాంగుల రాష్ట్ర కన్వీనర్ సాయన్న, కోకన్వీనర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం నిర్మల్‌లోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దివ్యాంగులకు కమిటీ హాల్‌ను నిర్మించాలని, అర్హులైన ప్రతి దివ్యాంగుడికి డబుల్ బెడ్రూం ఇండ్లను మంజూరు చేయాలని, దివ్యాంగులు పోస్టాఫీస్‌కు వెళ్లి డబ్బులు తీసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని వారికి ఇంటివద్దకే వచ్చి పింఛన్ అందించాలన్నారు. పేద దివ్యాంగులకు 35 కిలోల అంత్యోదకార్డులు అందజేసి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు.

దివ్యాంగులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

ఎదులాపురం, నవంబర్ 16 : దివ్యాంగులకు మున్సిపల్ కార్యాలయంలో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని హ్యాండీ క్యాప్ హెల్పింగ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కోరారు. ఈ విషయంపై శనివారం ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజును కలిసి వినతిపత్రం అందజేశారు. దివ్యాంగుల సమస్యలపై చర్చించారు. అంతకు ముందు దివ్యాంగుల చట్టాలతో ప్రచురించిన పోస్టర్‌ను కమిషనర్‌కు అందజేశారు. సొసైటీ ప్రెసిడెంట్ మహ్మద్ ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన కళాయాత్రను విజయవంతం చేయాలి

ఎదులాపురం, నవంబర్ 16: రాష్ట్రంలో ప్రజాపాలన ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా జిల్లాలో ప్రజాపాలన కళాయాత్రను విజయవంతం చేయాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ శామలాదేవి, జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి, డీపీఎస్‌వో వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ సాయన్న, టూరిజం ఆఫీసర్ రవీందర్, డీపీఆర్వో తిరుమల, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, డీపీవో శ్రీలత, మెప్మా పీడీ మమత, కలెక్టరేట్ ఏవో రామిరెడ్డితో సన్మాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే ఈ నెల 19 నుంచి డిసెంబర్ 7 వరకు ప్రజాపాలన కళా యాత్ర చేపట్టాలని ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. దీనికి సంబంధించి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

వృద్ధాశ్రమానికి విరాళం

తలమడుగు, నవంబర్ 16 : జిల్లా విద్యుత్ శాఖ ఉద్యోగులు మానవత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని సాయిలింగి వృద్ధాశ్రమ నిర్వహణకు ప్రతి నెల రూ.20 వేలు ఇవ్వడానికి నిర్ణయించుకున్నారు. శనివారం విద్యుత్ ఉద్యోగులు ఆశ్రమాన్ని సందర్శించి రూ.20 వేల చెక్కును నిర్వాహకులకు అందజేశారు. విద్యుత్ ఎస్ఈ చౌహాన్ మాట్లాడుతూ విద్యుత్ సీఎండీ వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు ఉద్యోగులు తమ జీతం నుంచి కొంత భాగాన్ని విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ఇచ్చోడ, నవంబర్ 16 : దాబా(బీ) గ్రామంలో ప్రమాదవశాత్తు చాయబాయి ఇల్లు దగ్ధమైంది. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. చుట్టుపక్కల వారు వచ్చి మంటలు ఆర్పి వేశారని గ్రామస్తులు తెలిపారు. తహసీల్దార్ నారాయణ ఆదేశాల మేరకు పంచనామా నిర్వహించామని, సుమారు రూ.50 వేల నష్టం జరిగిన ఆర్ఐ హుస్సేన్ తెలిపారు.

క్రీడాకారులపై ఆంక్షలు విధించవద్దు

నిర్మల్ అర్బన్, నవంబర్ 16: క్రీడాకారులపై ఆంక్షలు విధించవద్దని కలాం గుణం సొసైటీ సభ్యులు పేర్కొన్నారు. నిర్మల్‌లోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో వాలీబాల్, క్రికెట్ ఆడుకునే క్రీడాకారులు స్టేడియానికి తగిన రుసుము చెలించి అనుమతులు తీసుకోవాలని చెప్పడం శోచనీయమని దీనిని నిరసిస్తూ శనివారం జిల్లా అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎలాంటి రుసుము లేకుండా క్రీడలు ఆడుకునే అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో రఫీ హైమద్ ఖురేషి, ఉమర్, తన్వీర్‌ఖాన్ పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న ఇండ్లలో చోరీ

ఖానాపూర్ టౌన్, నవంబర్ 16: ఖానాపూర్‌లోని విద్యానగర్ కాలనీలో మూడు ఇండ్లలో దొంగలు చోరీలకు పాల్పడ్డారు. ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ తెలిపిన వివరాల ప్రకారం..విద్యానగర్ కాలనీకి చెందిన ముక్కెర రాజేశ్వర్ గౌడ్ తన ఇంటి పైపోర్షన్‌లో ఉన్న గదికి తాళం వేసి కింద ఉన్న గదిలో పడుకున్నాడు. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పైపోర్షన్‌లో ఉన్న గది తాళం పగల గొట్టి ఇంట్లోకి ప్రవేశించి పర్సులో ఉన్న రూ.10 వేల నగదుతో పాటు అతని కొడుకుకు సంబంధించిన పలు కార్డులను దొంగలించారు. అదే కాలనీలోని మరో రెండు ఇండ్లలో దొంగతనానికి పాల్పడగా ఎటువంటి విలువైన వస్తువులు చోరీకి గురికాలేదు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆర్థిక సాయం

నర్సాపూర్(జీ), నవంబర్, 16 : మండల కేంద్రంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన అర్షియ బేగం, అబ్దుల్ సమీర్, అబ్దుల్ తన్వీర్, అబ్దుల్ జెహన్‌లకు సమత ఫౌండేషన్ అండగా నిలిచింది. శనివారం ఒక్కో కుటుంబానికి రూ. 16 వేల చొప్పున రూ. 32 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సమత ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్, మాజీ జడ్పీటీసీ రామయ్య, మజీద్ కమిటీ అధ్యక్షుడు సికందర్ పాల్గొన్నారు.

24న ఆదివాసీ పర్దాన్ సమాజ్ సమావేశం

ఉట్నూర్ రూరల్, నవంబర్ 16: ఉట్నూర్ ఎక్స్‌రోడ్‌లోని ఆదివాసీ పర్దాన్ సమాజ్ భవనంలో ఈ నెల 24న డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు మాజీ డివిజన్ అధ్యక్షుడు నిరంజన్ తెలిపారు. ఈ సమావేశానికి పర్దాన్ సమాజ్ నాయకులు, మేధావులు, ఉద్యోగులు, మండల, డివిజన్ కమిటీ సభ్యు లు పాల్గొనాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ డివిజన్ గౌరవాధ్యక్షుడు రాందాస్, ప్రధానకార్యదర్శి నారాయణ్, కోశాధికారి సంతోష్, మండలాధ్యక్షుడు కేశవ్‌రావ్ పాల్గొన్నారు.

శేష వాహనంపై ఊరేగిన శ్రీ మన్నారాయణుడు

జైనథ్, నవంబర్ 16 : జైనథ్‌లోని లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి స్వామి వారి బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉత్సవ విగ్రహాన్ని ఆలయం చుట్టు పల్లకీలో డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగించి శేష వాహనం చిన్న రథంపై ప్రతిష్ఠించారు. అనంతరం లక్ష్మీనారాయణ స్వామి ఆలయం నుంచి హనుమాన్ ఆలయం వరకు గ్రామంలోని పలు వీధులు గుండా ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అడ్డి రుకేశ్ రెడ్డి, ఈవో వామన్‌రావ్, భక్తులు పాల్గొన్నారు.

బడి పిల్లలకు ఆధార్ నమోదు

భీంపూర్, నవంబర్ 16: గుంజాల కొలాం ఆవాసంలో ఇప్పటి వరకు 36 మందికి ఆధార్‌కార్డు లేని విషయం తహసీల్దార్ నలందప్రియా తెలుసుకున్నారు. తక్షణం తహసీల్దార్ శనివారం గుంజాల బడి సందర్శించారు. అక్కడ బడి పిల్లలు సహా కొందరు పెద్దలకు ఆధార్ లేక పథకాలకు దూరమవుతున్నారని గ్రహించారు. గుంజాల బడిలోనే ఆధార్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఆధార్ సెంటర్ నిర్వాహకుడు కాడిగిరి నరేశ్‌యాదవ్‌తో ప్రస్తుతం జనన ధ్రువీకరణ పత్రాలు ఉన్న 10 మంది పిల్లలకు శనివారం కొత్త ఆధార్ నమోదు చేశారు. మిగతావి చేయించే ప్రయత్నం చేస్తున్నారు.

కాంగ్రెస్ పాలనతో కుంటుపడిన అభివృద్ధి

భైంసా, నవంబర్, 16 : కాంగ్రెస్ పాలనతో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. శనివారం మహారాష్ట్రలోని పటోదా, బాబ్లీ, శెల్‌గావ్ గ్రామాల్లో పర్యటించి ఆయన మాట్లాడారు. మహారాష్ట్రలో అప్పటి కాంగ్రెస్ పాలనలో రోడ్ల వ్యవస్థ అధ్వాసంగా ఉండేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా రుణమాఫీ సక్రమంగా అమలు కాలేదని, రైతుభరోసా ఇవ్వడం లేదన్నారు. కల్యాణలక్ష్మికి లక్ష రూపాయలతో పది గ్రాముల బంగారం ఇస్తామని మాటలు చెప్పి ఇప్పటికీ అమలు కావడం లేదన్నారు.

ఆధ్యాత్మిక మార్గాలను అలవర్చుకోవాలి

ఇంద్రవెల్లి, నవంబర్ 16 : సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆధ్మాత్మిక మార్గాలను అలవర్చుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. శనివారం ధనోరా(బీ) గ్రామంలోని విఠల్‌రుక్మాయి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సప్తాహ ముగింపులో ఆయన పాల్గొన్నారు. ముందుగా విఠల్‌రుక్మాయి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్న